జై సచ్చిదానంద్ ! జై భవఘ్ని !!

# భగవాన్ శ్రీ వేదవ్యాస సనాతన ధర్మక్షేత్రము

## ఋషి ఋణం తీర్చుకునే అవకాశం



## లోకా స్సమస్తా స్సుఖినో భవంతు !



వ్యాస ధర్మ క్షేత్ర ప్రవేశమే సర్వ దుఃఖ హరణం - ఇదే ముక్తికి సోపానం

జై సచ్చిదానంద్ ! జై భవఘ్ని !!

# భగవాన్ శ్రీ వేదవ్యాస సనాతన ధర్మక్షేత్రము

మహోన్నతమైన సంస్కృతీ సంప్రదాయాలతో శోభిల్లుతున్న మన భారతదేశం ఒక గొప్ప ఆధ్యాత్మిక శక్తి కేంద్రం. అనంతమైన జ్ఞాన సంపదకూ, శ్రేష్ఠ ధర్మాలకూ పుట్టినిల్లయిన మనదేశం వేదభూమిగా, కర్మభూమిగా, జ్ఞానభూమిగా ప్రసిద్ధి చెందింది.

అనేక దేశాల వారికి జ్ఞానప్రదాతగా, ఆచార సాంప్రదాయ విషయాలలో దిక్సూచిగా గుర్తించబడుతుంది. ఇంతటి మహోన్నతమైన గుర్తింపుకూ, వైభవానికి కారణం భగవాన్ శ్రీ వేదవ్యాసుల వారు అందించిన జ్ఞానమే అన్నది లోకవిదితమే.

**వ్యాసాయ విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే**
**నమో వై బ్రహ్మనిధయే వాసిష్ఠాయ నమో నమః**

సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు యొక్క 24 అవతారాలలో 17వ అవతారం వ్యాసావతారం. మిగిలిన అవతారాల కంటే వ్యాసావతారం ఎంతో విశిష్టమైన అవతారం. ఎందుకంటే 84 లక్షల జీవరాసులలో కేవలము మనిషి మాత్రమే తన దుఃఖం నుండి బయటపడి సుఖంగా, శాంతిగా జీవిస్తూ మానవజన్మ లక్ష్యమైన మోక్షం పొందటానికి వీలవుతుంది.

అందుకు ఆచరించవలసిన ధర్మాలను తెలుసుకోవలసిన జ్ఞానాన్ని అందజేయడం కొరకు భగవంతుడు ప్రత్యేకంగా వేదవ్యాసునిగా అవతరించారు. అంతేగాక ఆయా ధర్మాలను ఆచరించటానికి కావలసిన శక్తిని మనకు ప్రసాదించటానికీ, దుఃఖానికి కారణమైన అజ్ఞానాన్ని పోగొట్టుకోవడానికి కావలసిన ప్రేరణ అందించడానికీ వ్యాసుల వారు ఎల్లవేళలా మనకు తోడుగా ఉంటారు. ఎందుకంటే, వారు చిరంజీవులు కాబట్టి. మిగిలిన కొన్ని అవతారాల వలే వ్యాసావతారాన్ని చాలించటమన్నది లేనేలేదు.

మనిషిగా మనం ఏయే ధర్మాలు ఆచరించాలో, మన జన్మ సార్థకం చేసుకోవటానికి ఏ జ్ఞానం తెలుసుకోవాలో అవన్నీ కూడా ఎంతో విపులంగా, ఎన్నో గ్రంథాల ద్వారా వ్యాస భగవానుల వారు మనకందించారు.

మహాసముద్రంలా ఉన్న వేదరాశిని వ్యాసభగవానుల వారు ఋక్, యజుస్, సామ, అధర్వణ వేదాలుగా విభజనచేసి, మహత్తరమైన వేదజ్ఞానం మనిషి అందుకోవడానికి వీలు కలిగించారు. ఈ చతుర్వేద విభజన వల్ల మనిషి చతుర్వేదాలతో పాటు మహోన్నతమైన ఉపనిషత్తులు, ఉపవేదాలైన ఆయుర్వేదము, ధనుర్వేదము, గాంధర్వ వేదము, అర్థవేదము పొందటానికి వీలైంది.

ఈవిధమైన విభజన వల్ల వేదాలు, ఉపనిషత్తులు,

ఉపవేదాలు మనకు ఎంతో ఉపయోగకారులుగా మారినాయి.

ఎంతో జ్ఞానంతో కూడిన ఆధ్యాత్మ **రామాయణము, అష్టాదశ పురాణాలు, బ్రహ్మసూత్రాలు, వ్యాససంహిత, వ్యాసస్మృతి** అనే మహత్తరమైన గ్రంథాలను మానవాళికి అందించారు. ఈ గ్రంథాలన్నింటి సారమూ అనేక ధర్మాలతో కలిపి మహోన్నతమైన, పంచమవేదమైన **మహాభారతాన్ని** మనకోసం అందించారు.

ప్రత్యేకించి కలియుగంలోని మన కొరకు భక్తి రసామృతమైన **భాగవతాన్ని** అందించారు.

ఏరోజు, ఏగుడిలో, ఏదేవుడిని పూజిస్తున్నా అక్కడ మనం వినే మంత్రాలు వ్యాసుల వారు అందించినవే కదా ! ఎవరు ఏపూజ చేస్తున్నా, ఏదేవుడిని ఆరాధిస్తున్నా, ఏఆచారాన్ని పాటిస్తున్నా, ఏ సంప్రదాయంలో ఉన్నా అవన్నీ వేదవ్యాసుల వారందించినవే కదా !

ఆరాధన, భక్తి, జ్ఞానము, యోగము, యజ్ఞము, ధ్యానము, తపస్సు, స్మరణ, సాధన.... ఇవన్నీ కూడా వేదవ్యాసులవారు అందించిన శాస్త్రాల నుండి పొందుతున్నవే కదా ? ధర్మాధర్మాల గురించి ఎవరు మాట్లాడుతున్నా అవన్నీ వ్యాసుల వారు అందించిన శాస్త్రాలలోనివే కదా !

ఎవరు ఏ యజ్ఞం చేసినా, ఏ హోమం చేసినా అవన్నీ

కూడా వ్యాసుల వారు అందించిన శాస్త్రాలలో తెలుసుకున్నవే కదా ! గర్భిణీ స్త్రీలకు చేసే సీమంతం దగ్గర్నుంచీ మనిషి చనిపోయిన తర్వాత చేసే కర్మకాండ వరకూ ప్రతిదీ వ్యాసుల వారందించిన శాస్త్రాల నుండి మనం తెలుసుకున్నదే కదా!

శంకుస్థాపన, గృహప్రవేశము, వివాహము ఇలా ఎన్నో శుభ కార్యాలకూ, అశుభకార్యాలకూ అవసరమైన వేదమంత్రాలన్నీ వేదవ్యాసుల వారు అందించిన శాస్త్రాలలోనివే కదా ! మనము ఆచరించే ధర్మాలు, సంప్రదాయాలు, నియమ నిష్టల నుండి మనము ఉపయోగించుకునే ఆయుర్వేదము వరకు ప్రతిదీ కూడా వ్యాసప్రసాదమే కదా ! వ్యాసుల వారు అందించిన జ్ఞానమే లేకపోతే మనిషి మనుగడకు అర్థంలేదు. ప్రతిక్షణమూ మనము వ్యాసప్రసాదం మీద ఆధారపడి బ్రతుకుతున్నాము.

తెలిసినా తెలియకపోయినా ఇది సత్యం, సత్యం, సత్యం.

పుట్టిన ప్రతివారూ కూడా భగవాన్ శ్రీవేదవ్యాసుల వారు అందించిన జ్ఞానం ఎంతో కొంత, ఎప్పుడో ఒకప్పుడు ఉపయోగించుకుంటున్నారనటంలో ఏ అతిశయోక్తి లేదు.

భగవాన్ శ్రీవేదవ్యాసుల వారికి ఎంతగానో ఋణపడి ఉన్నాము కదా !

కేవలము మన దుఃఖాన్ని పోగొట్టటం కొరకు అవతరించి, మన సుఖశాంతుల కోసం తపనపడుతూ ఇన్ని గ్రంథాలు మనకు అందించిన భగవాన్ శ్రీవేదవ్యాసుల వారి అవతార తత్త్వాన్ని, వారి అవతార విశిష్టతను అవగాహన చేసుకొని ఆ తండ్రిని శరణు వేడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వారందించిన ధర్మాలను, మహోన్నతమైన జ్ఞానాన్ని, భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరి పైనా ఉందికదా!

ఆ తండ్రిని కృతజ్ఞతాపూర్వకంగా ఆరాధించినప్పుడే ఆ తండ్రి అందించిన జ్ఞానాన్ని సరైన రీతిలో అవగాహన చేసుకోగలుగుతాము. ఆ తండ్రిని శరణువేడినప్పుడే వారు అందించిన ధర్మాలను సరైన రీతిలో ఆచరించగలుగుతాము.

. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే అనంతమైన జ్ఞానాన్ని మనకోసం, మన సుఖశాంతుల కోసం అందించిన భగవాన్ శ్రీవేదవ్యాసుల వారిని కృతజ్ఞతాపూర్వకంగా ఆరాధించుకోవటానికి ఒక్క వ్యాసదేవాలయమైనా అందుబాటులో కనిపించటంలేదు.

***************

# ఒక శుభవార్త !

భగవంతుని అవతారాలలోకెల్లా విశిష్టమైన భగవాన్ శ్రీవేదవ్యాసుల వారికి <u>**మనమందరము**</u> కలసి ఒక ఆలయం నిర్మించుకొంటున్నాము. ఇది నిజమే. మనమందరము కలిసే "భగవాన్ శ్రీవేదవ్యాస సనాతన ధర్మక్షేత్రము" అనే పేరుతో వ్యాస దేవాలయాన్ని నిర్మించుకొంటున్నాము.

వైకుంఠపురంలో భగవద్గీత ఆరాధన, ఆచరణే ధ్యేయంగా **భగవద్గీతను** బోధిస్తూ కొన్ని వేలమంది కుటుంబాలలో శాంతిని, ఆనందాన్ని నింపుతున్న భవఘ్ని ఆరామ స్థాపకులు పూజ్య భవఘ్ని గురుదేవుల వారి సంకల్పంతో భగవాన్ శ్రీ వేదవ్యాసుల వారి ఆలయ నిర్మాణం ప్రారంభమైనదని తెలియజేయటానికి ఎంతగానో సంతోషిస్తున్నాము.

గుంటూరుజిల్లా, అమరావతి మండలం, వైకుంఠ పురం గ్రామంలో, ఒకవైపు క్రౌంచగిరి పర్వతం మీద కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి వారు, మరోవైపు ఉత్తరవాహినిగా ప్రవహిస్తూ ముందుకు సాగుతున్న కృష్ణానది, మధ్యలో ఉన్న భైరవకొండ పాదం వద్ద ప్రతిదినమూ సత్సంగాలతో, సాధకుల ధ్యానంతో ప్రశాంతతకు నెలవైయున్న భవఘ్ని ఆరామానికి అభిముఖంగా ఉన్న క్షేత్రంలో భగవాన్ శ్రీవేదవ్యాసులవారి సనాతన ధర్మక్షేత్రం నిర్మిత మవుతున్నదని చెప్పటానికి ఆనంద పడుచున్నాము.

వ్యాసదేవుని ఈ ఆలయం ఒక ప్రత్యేకమైన రీతిలో సకల దేవతల యొక్క అనుగ్రహముతో, పేద,ధనిక తారతమ్యం లేకుండా భక్త జనులందరి యొక్క ప్రేమతో కూడిన భాగస్వామ్యంతో నిర్మితమవుచున్నది.

భగవాన్ శ్రీవేదవ్యాసుల వారి ఋణం తీర్చుకోవటానికి అందరికీ అవకాశం కల్పించాలనే సంకల్పంతో పూజ్య గురు దేవుల వారు ఒక మహత్తరమైన అవకాశం మనకు అందించారు.

భవఘ్ని సభ్యులు, భగవాన్ శ్రీవేదవ్యాస సేవాదళం సభ్యులు వ్యాసదేవులవారి అనుగ్రహంతో పవిత్రమొనర్చిన ఒక ఇటుకను ప్రతి దేవాలయానికి, ప్రతి గృహానికి తీసుకొని వచ్చి ప్రేమగా మీకు అందించటం జరుగుతుంది. ఆ ఇటుకను మీరు మీ పూజగదిలో, మీరు పూజిస్తున్న మీ ఇష్టదైవం ముందు ఉంచి మీ ఇష్టదైవాన్ని ఈ విధంగా ప్రార్ధించండి.

## ప్రార్థన :

" తండ్రీ లోకంలో అందరూ కూడా వ్యాస భగవానుల వారు అందించిన ధర్మాలు తెలుసుకుని వాటిని ఆచరిస్తూ, సుఖ సంతోషాలతో జీవిస్తూ జన్మ సార్ధకం చేసుకోవాలనే సత్సంకల్పంతో భగవాన్ శ్రీ వేదవ్యాస సనాతన ధర్మక్షేత్రము నిర్మాణము మొదలైంది.

ఈ నిర్మాణము ఏ ఆటంకమూ లేకుండా త్వరితగతిన

పూర్తి కావాలని, అక్కడకు వచ్చే ప్రతి ఒక్కరూ వ్యాసదేవుని అనుగ్రహంవల్ల సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటున్నాము.

తండ్రీ ఈ నిర్మాణంలో వినియోగించబడుతున్న ఈ ఇటుకను మీ ముందు ఉంచి ఈ ప్రార్థన చేస్తున్నాము.లోక కళ్యాణం కోసం జరుగుతున్న ఈ నిర్మాణానికి మీ అనుగ్రహాన్ని ప్రసాదించండి తండ్రీ " అని మీ ఇష్ట దైవాన్ని ప్రార్థించండి. ఐదు రోజులపాటు మీ ఇష్ట దైవానుగ్రహము పొందిన ఆ ఇటుకను 6వ రోజు భవఘ్ని సభ్యులు మీ ఇంటికి వచ్చి తీసుకుంటారు. దైవానుగ్రహం పొందిన ఆ ఇటుకను భగవాన్ శ్రీవేదవ్యాస సనాతన ధర్మక్షేత్రం నిర్మాణంలో వాడతారు. దీని వలన మీ కుటుంబ సభ్యులందరికీ ఎంతో మేలు జరుగుతుంది.

మీలో ఎవరికైనా ఈ మహత్తరమైన నిర్మాణంలో ధన రూపేణాకానీ, వస్తు రూపేణా కానీ భాగస్వాములుగా మారాలనే తలంపు కలిగినట్లయితే ఆ విధంగా కూడా మీరు ముందుకు వచ్చి భగవాన్ శ్రీ వేదవ్యాస సనాతన ధర్మ క్షేత్రము నిర్మాణంలో మీ సేవలను అందించి ఋషి ఋణం తీర్చుకొని భగవంతుని అనుగ్రహానికి పాత్రులయ్యే సదవకాశాన్ని వినియోగించుకోగలరు.

## భగవాన్ శ్రీ వేదవ్యాస సనాతన ధర్మక్షేత్రము ఏవిధంగా ఉంటుంది ?

ధర్మక్షేత్ర గర్భగుడిలో వేదవ్యాస భగవానుని యొక్క తొమ్మిది అడుగుల విగ్రహం సజీవమూర్తిలా కనువిందు చేస్తుంది. ప్రతిదినం ఆ అవతారపురుషునికి సుప్రభాతం, ఆరాధన

జరుగుతాయి.

వేదవ్యాస అష్టోత్తర శతనామావళి పారాయణ ఉంటుంది. 350 మందికి పైగా ప్రశాంతంగా కూర్చొని వ్యాసదేవునికి చేసే సేవలను వీక్షించటానికి వీలవుతుంది.

**"ఓం శ్రీ వేదవ్యాసాయ నమః"** మంత్రాన్ని స్మరిస్తూ, ప్రదక్షిణ చేసుకోవటానికి విశాలమైన ఏర్పాటు చేయటం జరుగుతుంది. సాధకులకు జపధ్యానాలు చేసుకోవటానికి అనుకూలమైన నిర్మాణము మరియు శ్రీవేదవ్యాస భగవానుడు అందించిన శాస్త్రాలన్నింటినీ సేకరించి, భద్రపరచడం జరుగుతుంది. అలాగే వచ్చినవారు చదువుకోవటానికి వీలుగా ఒక గ్రంథాలయం ఏర్పాటు చేయటం జరుగుతుంది.

ప్రత్యేకించి వ్యాసభగవానులవారు అందించిన ధర్మాలను తెలియజేసే పుస్తకాలను భక్తులకు వ్యాసప్రసాదంగా ఇవ్వటం జరుగుతుంది.

పర్వదినాలలో భగవాన్ శ్రీ వేదవ్యాసులవారి గురించి, వారు మనకు అందించిన వేదాలు, అష్టాదశ పురాణాలు, భారతభాగవతాలు, భగవద్గీత, విష్ణుసహస్రనామం మొదలైన విశిష్ట విషయాల గురించి అవగాహన, ప్రసంగాలను ఏర్పాటు చేసుకోవటానికి విశాలమైన భవనం ఏర్పాటు చేయటం జరుగుతుంది.

అన్నింటిని మించి వ్యాసభగవానుని జయంతి రోజు

గురుపూర్ణిమగా, వ్యాసపూర్ణిమగా ప్రఖ్యాతి చెందింది. కనుక భగవానుడు అవతరించిన ఆ రోజు అనగా ఆషాఢ పౌర్ణమిని వేలమంది భక్తుల సమక్షంలో అత్యద్భుతంగా నిర్వహించు కుంటాము. వేలాదిమంది భక్తులు విచ్చేసినా చాలినంత విశాలమైన ప్రాంగణంలో ఆ మహాత్మునికి సంబంధించిన వివిధ పవిత్ర కార్యక్రమాలు నిర్వహించబడతాయి.

మాతాపితృదేవ ఋణాలతో పాటు ఋషి ఋణం కూడా మనిషి జీవితంలో అత్యంత ప్రధానమైనది. అది తీర్చుకోవటానికి మహోన్నతమైన భారతీయ సంస్కృతికి మూలపురుషులు, ఆదిగురువు అయిన వేదవ్యాస భగవానుని సేవించటమే మార్గం, ధర్మం.

అది మనకు, మన కుటుంబానికి, మన గ్రామానికి, మన దేశానికి చివరికి లోకానికే శుభం కలిగిస్తుంది. కనుక మనమందరము ఈ మహత్కార్యంలో చేయిచేయి కలిపి భాగస్వాములం అవుతూ ధర్మమార్గంలో పయనిద్దాం.

నిర్మాణంలో ఉన్న భగవాన్ శ్రీవేదవ్యాస సనాతన ధర్మక్షేత్రాన్ని తిలకించటానికి మిమ్ములను మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాము.

**లోకాస్సమస్తా స్సుఖినోభవంతు**

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**జై గురుదేవ్ !!!**

# వేదవ్యాస అష్టోత్తర శతనామావళి

**ఓం గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుదేవో మహేశ్వరః ।**
**గురుస్సాక్షాత్ పరం బ్రహ్మా తస్మై శ్రీ గురవే నమః ॥**
**ఓం వ్యాసాయ విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే ।**
**నమో వై బ్రహ్మనిధయే వాసిష్ఠాయ నమో నమః ॥**

1. ఓం శ్రీ వేదవ్యాసాయ నమః
2. ఓం విష్ణు స్వరూపాయ నమః
3. ఓం అవతార వరిష్ఠాయ నమః
4. ఓం బ్రహ్మావిష్ణు మహేశ్వర స్వరూపాయ నమః
5. ఓం సత్యవతీ సుతాయ నమః
6. ఓం పరాశరాత్మజాయ నమః
7. ఓం శక్తి పౌత్రాయ నమః
8. ఓం వశిష్ఠనప్త్రే నమః
9. ఓం శుకమునీంద్ర జనకాయ నమః
10. ఓం యమునాద్వీప సంజాతాయ నమః
11. ఓం కృష్ణద్వైపాయనాయ నమః
12. ఓం కృష్ణాజిన విభూషితాయ నమః
13. ఓం జటావల్కలధారిణే నమః
14. ఓం పింగజటాధరాయ నమః
15. ఓం కమండలు ధారిణే నమః
16. ఓం చిన్ముద్రా విలసత్కరాయ నమః
17. ఓం మాతృభక్తి పరాయణాయ నమః
18. ఓం సరస్వతీ తీరవాసినే నమః
19. ఓం బదరికాశ్రమ స్థాపకాయ నమః
20. ఓం బాదరాయణాయ నమః
21. ఓం గంగాతీరచరాయ నమః
22. ఓం మహా తపస్వినే నమః

23. ఓం అనంత జ్ఞాన స్వరూపాయ నమః
24. ఓం వేద విభాజకాయ నమః
25. ఓం బ్రహ్మసూత్ర విధాత్రే నమః
26. ఓం మహాభారత కర్త్రే నమః
27. ఓం గీతామృత ప్రదాయ నమః
28. ఓం భాగవతామృత ప్రదాయ నమః
29. ఓం అద్వైతామృత ప్రదాయ నమః
30. ఓం అష్టాదశ పురాణ ప్రదాయ నమః
31. ఓం అష్టా దశయోగ ప్రదాయ నమః
32. ఓం యోగీశ్వరాయ నమః
33. ఓం కవీశ్వరాయ నమః
34. ఓం శ్రుతీశ్వరాయ నమః
35. ఓం స్మృతి కర్త్రే నమః
36. ఓం సనాతన ధర్మ సంస్థాపకాయ నమః
37. ఓం సకల శాస్త్ర సమన్వితాయ నమః
38. ఓం సకల యోగ సమన్వితాయ నమః
39. ఓం సకల ధర్మ ప్రబోధకాయ నమః
40. ఓం చతుర్విధ పురుషార్థ ప్రబోధకాయ నమః
41. ఓం భక్తి జ్ఞాన వైరాగ్య ప్రబోధకాయ నమః
42. ఓం తత్త్వజ్ఞాన ప్రబోధకాయ నమః
43. ఓం ముక్తి ప్రాప్త్యుపాయ ప్రబోధకాయ నమః
44. ఓం ఆదిగురవే నమః
45. ఓం శిష్యవత్సలాయ నమః
46. ఓం కర్తవ్య ప్రబోధకాయ నమః
47. ఓం పైలాది శిష్య సేవితాయ నమః
48. ఓం వైశంపాయన వందితాయ నమః
49. ఓం జైమిని సంపూజితాయ నమః
50. ఓం సుమంతాది శిష్యగణ సేవితాయ నమః
51. ఓం సూతముని మండల సేవితాయ నమః

52. ఓం జనకాది శిష్య పూజితాయ నమః
53. ఓం పురాణమునీంద్రాయ నమః
54. ఓం మునివంశ శేఖరాయ నమః
55. ఓం మునిజన సేవితాయ నమః
56. ఓం సురాసుర వందితాయ నమః
57. ఓం యతిగణ పూజితాయ నమః
58. ఓం నారదప్రియాయ నమః
59. ఓం దేవ గురవే నమః
60. ఓం కురువంశ ప్రవర్ధకాయ నమః
61. ఓం విదురాది ప్రపూజితాయ నమః
62. ఓం ధర్మరాజాది సేవితాయ నమః
63. ఓం సంజయ దివ్యదృష్టి ప్రదాయ నమః
64. ఓం కీటముక్తి ప్రదాయ నమః
65. ఓం లోకోద్ధారకాయ నమః
66. ఓం సర్వ లోక హితకరాయ నమః
67. ఓం సర్వలోక శరణ్యాయ నమః
68. ఓం సర్వలోక పూజితాయ నమః
69. ఓం కలి ప్రభావ ధ్వంసకాయ నమః
70. ఓం భేదభావవివర్జితాయ నమః
71. ఓం అనంత కల్యాణ గుణాయ నమః
72. ఓం అపార కరుణా మూర్తయే నమః
73. ఓం ఆపద్బాంధవాయ నమః
74. ఓం అనాథ రక్షకాయ నమః
75. ఓం ఆశ్రిత వత్సలాయ నమః
76. ఓం భక్తాభయ ప్రదాయ నమః
77. ఓం భక్తాభీష్టఫల ప్రదాయ నమః
78. ఓం యోగక్షేమ వహాయ నమః
79. ఓం సంసారదుఃఖ శమనాయ నమః
80. ఓం త్రితాప విమోచకాయ నమః

81. ఓం పురుషోత్తమాయ నమః
82. ఓం జగతః పిత్రే నమః
83. ఓం జగద్రక్షకాయ నమః
84. ఓం చిరంజీవినే నమః
85. ఓం అవాఙ్మానస గోచరాయ నమః
86. ఓం కాలాతీతాయ నమః
87. ఓం త్రికాలజ్ఞాయ నమః
88. ఓం దృఢవ్రతాయ నమః
89. ఓం జితేంద్రియాయ నమః
90. ఓం జితక్రోధాయ నమః
91. ఓం స్థిత ప్రజ్ఞాయ నమః
92. ఓం జ్ఞాన సూర్యాయ నమః
93. ఓం ప్రసన్నవదనాయ నమః
94. ఓం సత్య స్వరూపాయ నమః
95. ఓం ధర్మ స్వరూపాయ నమః
96. ఓం శాంత స్వరూపాయ నమః
97. ఓం జ్యేష్టాయ నమః
98. ఓం శ్రేష్ఠాయ నమః
99. ఓం శిష్టాయ నమః
100. ఓం పూజ్యాయ నమః
101. ఓం నిత్యాయ నమః
102. ఓం నిరంజనాయ నమః
103. ఓం నిర్గుణాయ నమః
104. ఓం నిర్వికారాయ నమః
105. ఓం భవఘ్ని జ్ఞాన ప్రదాయ నమః
106. ఓం అజ్ఞాత మహాపురుష గురుదేవాయ నమః
107. ఓం సచ్చిదానంద సద్గురుదేవాయ నమః
108. ఓం భగవతే వ్యాసదేవాయ నమః

**ఓం తత్ సత్ హరిః ఓం తత్ సత్**

'కాశీకవి' 'శతావధాని శేఖర' 'విద్యావారధి' 'ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త'

## డా॥ **పాలపర్తి శ్యామలానంద ప్రసాద్** గారి అభిప్రాయము

భగవాన్ శ్రీ వేదవ్యాస సనాతన ధర్మక్షేత్ర నిర్మాణంలో పేదలు, ధనికులు, సామాన్యులు, మాన్యులు అందరూ భాగస్వాములై భగవదనుగ్రహం పొందటానికి, ఋషి ఋణం తీర్చుకోవటానికి మహత్తరమైన **"ఇంటింటికీ ఇటుక"** సమర్పన కార్యక్రమం అందించబడుతుంది.

భవఘ్ని ఆరామం నుండి సభ్యులు తెచ్చి ఇచ్చిన పవిత్రమైన ఇటుకను తమ ఇంటి పూజగదిలో ఉంచాలి. ధర్మక్షేత్ర నిర్మాణం నిర్విఘ్నంగా, త్వరగా పూర్తి కావాలని తమ ఇష్టదైవాన్ని ప్రార్థించాలి. అయిదు రోజుల తర్వాత భవఘ్ని సభ్యులకు ఆ ఇటుకను సురక్షితంగా అందించాలి. పవిత్రమైన ఆ ఇటుకలతోనే ధర్మక్షేత్రం నిర్మాణం జరుగబోతుంది.

**ఇటుక** - సాధనకు, తపస్సుకు, క్రమశిక్షణకు, ధర్మరక్షణకు, మోక్షానికి, శాశ్వతత్వానికి సంకేతం. మట్టిలో పుట్టిన మానవుడు మట్టిముద్ద. దానిని క్రమశిక్షణ అనే అచ్చులో అందంగా మార్చాలి. అధ్యయనం, సాధన, ఏకాగ్రత అనే కుమ్మరావంలో అది కాలి గట్టిపడాలి. ఇక అది మట్టిలో ఉన్నా మట్టిలో కలవకుండా శాశ్వతత్వాన్ని పొందుతుంది. దృఢమైన శాశ్వత నిర్మాణంలో భాగమై తరతరాలు తలదాచుకోవటానికి ఆశ్రయమౌతుంది. యజ్ఞాన్ని 'ఇష్టి' అంటారు. యజ్ఞకుండ నిర్మాణానికి వాడే ఇటుకను ఇష్టిక అంటారు.

భగవాన్ శ్రీ వేదవ్యాస సనాతన ధర్మక్షేత్రం ఒక జ్ఞాన యజ్ఞ కుండం. ఈ జ్ఞాన యజ్ఞ కుండం నిర్మాణానికి వినియోగించబడుతున్న పవిత్రమైన ఇటుకను పూజగదిలో ఉంచి మీ ఇష్ట దైవాన్ని ప్రార్థించి శ్రద్ధాభక్తులతో సమర్పించడం వల్ల మీ జన్మ ధన్యమౌతుంది. భద్రాద్రి రామాలయం నిర్మాణం ఇలాగే జరిగిందట !

పాండురంగడు ఇటుకపై నిలిచాడు, షిరిడీ సాయి ఇటుకను తన సర్వస్వంగా భావించి తన దగ్గర పెట్టుకున్నారు.

మహోన్నతమైన ఈ కార్యక్రమములో భాగస్వాములై ఋషిఋణం తీర్చుకుని భగవానుని అనుగ్రహాన్ని పొందగలరు.

## భగవాన్ శ్రీ వేదవ్యాస సనాతన ధర్మ క్షేత్రము' పేరులోని పరమార్థం

**భగవాన్ :** జ్ఞానం, వైరాగ్యం, ఐశ్వర్యం, ధర్మం, మోక్షం మొదలైన మహోన్నత గుణాలతో సర్వసమర్థుడై వాటిని అందరికీ ఇవ్వగలిగినవాడు భగవంతుడు. భగవాన్ వేదవ్యాస మహర్షి జ్ఞానవైరాగ్యాది భగవద్గుణాలతో మానవజాతి సంక్షేమం కోసం వేదవిభాగంతో పాటు అపారమైన వాఙ్మయంతో జ్ఞానాన్ని అందించిన అవతార పురుషుడు, భగవత్ స్వరూపులు. భగవాన్ శబ్దంతోనే వారిని తలచుకోవాలి.

**శ్రీ :** శ్రీ శబ్దం గౌరవవాచకమే కాక సర్వసంపదలకు సంకేతం.

**వేదవ్యాస :** వేదాలను విభజించటం వలన, వేద ధర్మాలను అష్టా దశ పురాణాలుగా, పంచమ వేదమైన మహాభారతంగా, బ్రహ్మ సూత్రాలుగా అందించిన సంగతి అనుక్షణం గుర్తు వచ్చేటందుకు వేదవ్యాసులుగా పూర్తి పేరుతోనే వారిని స్మరించాలి, వేదమే సర్వ ధర్మాలకు మూలం. వేదవ్యాసుడే మనకు ఆదర్శ గురువు, ఆది గురువు.

**సనాతన :** ఎల్లప్పుడూ ఉండేది సనాతనం. వేద ధర్మం అన్ని యుగాలలో మానవులకు కర్తవ్య, అకర్తవ్యాలను బోధిస్తుంది. భగవాన్ శ్రీ వేదవ్యాస మహర్షి సనాతనమైన, సదా ఆచరణీయమైన వాఙ్మయాన్ని మనకు అందించారు. అది సనాతనం.

**ధర్మక్షేత్రము :** భగవద్గీతను వేదవ్యాస మహర్షి 'ధర్మక్షేత్రే' అని ప్రారంభించారు. 'క్షేత్రం' అనే మాట సాటిలేనిది. పవిత్రమైన ప్రదేశంగా, సస్యశ్యామలంగా, పంటలు పండే పొలంగా, పోరాడే యుద్ధభూమిగా అనేకార్థాలతో వినగానే దేహాన్ని పులకరింపజేసి కర్తవ్యోన్ముఖులను చేసే శక్తి 'క్షేత్రం'లో ఉంది. దానికి ముందు ధర్మాన్ని చేర్చి మానవజాతికి భూగోళం మట్టి, నేల కాదు ధర్మక్షేత్రం అని హెచ్చరిస్తూ హితోపదేశం చేస్తున్నారు.

ఇదీ '***భగవాన్ శ్రీ వేదవ్యాస సనాతన ధర్మ క్షేత్రము***' పేరులోని పరమార్థం.

✲ ✲ ✲ ✲ ✲ ఓం శ్రీ వేదవ్యాసాయ నమః ✲ ✲ ✲ ✲ ✲

## సకల దేవతల అనుగ్రహం కొరకు ప్రార్థన !

తండ్రీ.... ( మీ ఇష్ట దైవం పేరు.....)

గుంటూరు జిల్లా అమరావతి మండలంలోని వైకుంఠపురం గ్రామంలో నిర్మితమవుతున్న భగవాన్ శ్రీ వేదవ్యాస సనాతన ధర్మక్షేత్రము ఏఆటంకమూ లేకుండా త్వరితగతిన పూర్తి కావాలని మరియు లోకంలో అందరూ వ్యాసదేవులవారు అందించిన సకల ధర్మాలనూ తెలుసుకొని వాటిని ఆచరిస్తూ సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటూ ఈ నిర్మాణంలో వినియోగించబడుతున్న ఒక ఇటుకను మీ ముందు ఉంచి, మీ అనుగ్రహానికి ప్రార్థిస్తున్నాము తండ్రీ ! లోకకళ్యాణం కొరకు జరుగుతున్న ఈ కార్యక్రమానికి మీ అనుగ్రహాన్ని ప్రసాదించండి తండ్రీ !

**మన సంకల్పం ఒక్కటైనదిగా ఉండు గాక !**
**మన భావం ఒక్కటైనదిగా ఉండు గాక !**
**మన చింతన ఒక్కటైనదిగా ఉండు గాక !**
**మన మధ్య అద్భుతమైన సామరస్యం నెలకొను గాక !**

**లోకా స్సమస్తా స్సుఖినో భవంతు**

**ఓం శాంతి: శాంతి: శాంతి:**



# భగవాన్ శ్రీ వేదవ్యాస సనాతన ధర్మక్షేత్రము

A Unit of Bhavaghni School of Mysticism, Regd. No. BK IV 5/2009)

వైకుంఠపురం- 522 020, అమరావతి మండలం,

గుంటూరు జిల్లా

E-mail : vyasadharmakshetram@gmail .com

**సెల్ : 94400 39985, 94946 31133**